
# ఎదురుగాలి

★

* రచన : శ్రీ తుమ్మల దాదా రెడ్డి *



"అయ్యా! దొరున్నాడా?"

లేరు, పొలంవద్ద కెళ్ళారు, నీకేం పని. ఈ మాటలోనె తన అధికృతనంతా చూపి దొరసాని నిల్చుంది.

"దొర మా సేటుకు పైసలియ్యాల్నట ఇస్తారా"

ఆ సంగతి నా కేం తెలుసు ఆడదాన్ని అంటూ గదిలోకొచ్చింది ఈ తెలివి ఏం పని అని అడిగినప్పుడు ఎక్కడ కెళ్ళిందో.

చిల్లులు పడిన బనీనుపై బురద పూలు మెరుస్తున్నాయ్. దొరతనం అగుపడకుండా పేదతనం పేరుకు పోయినాకూడా దొరగానె చలామణి అవుతున్న చలమయ్య దొర ఇల్లు చేరాడు.

బాకీ వసూలుకు వచ్చిన జమానుకు వెదక పోయిన తీగయే కాలికి తగిలినట్లయ్యి సంతోషం ఉబికింది.

చలమయ్య మదినిండా యోచనాతరంగాలు ఉవ్వెత్తున లేచి ఉక్కిరి బిక్కిరి చేసాయి. సూర్యుని ముందున్న మంచు ఖనిలా కరిగిపోతున్న చలమయ్య సంతోషంకు చివరి క్షణాలు ఆసన్నమైనట్లు తోచింది. ఆకాశం కూలి భూలోకం కనబడకుండాపోతే ఎంత బాగుండు అని కష్టమొచ్చినప్పుడల్లా అనుకుంటూనె, భవిష్యత్తు పట్ల బంగారు కలలు కంటూ సంసార సాగరాన్ని ఈదుతున్నాడు చలమయ్య దొర.

ఏమయ్యా, ఎంత సేపాయె, నీవొచ్చి జమానును అడిగాడు.

"అర గంట అవుతుందండీ"

అబ్బా! అబద్దాలు ఎంత చక్కగా పల్కుతారీ పాడుజనం, ఐదు నిమిషాలు అర గంటగా చలామణి. అన్యాయం, అన్యాయం ఏం కలమా! ఇలా గొంతు చించుకుంటే ఏం ప్రయోజనం? నీ దారిన నీవు సాగు లేకుంటే నీ నాలుక ఎండిపోతుంది కాని ప్రయోజనం మాత్రం శూన్యం అని చెప్పాలనిపించినా నేను చెప్పలేదు. ఎందుకంటే నాకలం మీకు చెప్పే మాట చెప్పనియ్యదన్న భయం.

"నేను వచ్చి సేటును కలుస్తా నీ వెళ్ళు" జీరపోయిన చలమయ్య దొర గొంతునుండి జారిన మాట.

అయ్యా! మీరు ఈ మాట నాతో చాలా సార్లు అన్నారు మీ మాట పాటెక్కడిది? ఎంతయినా దొరలు కదా మీరు.

దొరలం అవ్వు దొరలమే. కట్ట గుడ్డ లేకున్నా కడుపు మాడిపోతున్నా తాతలనాటి సంతోషాన్ని నెమరు వేసుకుంటూ ఈ దొర తనాన్ని కాపాడుకోవాలనుకొన్న కాంక్షతో అట్టడుగుకు కూరుకుపోతున్న మాకు నిష్కృతి లేదా? అసహ్యాన్ని కలిగించే ఈ దొర అనె మాట రగిల్చే బాధ ఎవరికి తెలుసు? కులం పేర బలి అయిన బ్రతుకుల రోద ఎవరికి తెలుసు? మసి పూసి మారెడు కాయ చేస్తూ మాయదారి బ్రతుకులు బ్రతుకుతున్న చీడ పురుగులు ఎవరన్నది మీకెంత మందికి తెలుసు? అని ఒక విప్లవాన్ని లేవదీసుకు రావాలి అనుకొన్న చలమయ్య దొరపైకి ఏమీ చెప్పలేదు. ఇదంతా నిశబ్దంలోని గందరగోళం.

"ఏమంటావయ్యా ఆ డబ్బు పడేస్తే నేను వెళ్తాను."

ఖచ్చితంగా చెప్పి కటువుగా చూసిన, జమాను, షావుకారివద్ద నాలుగేళ్ళ నౌకరి చేయగానె మానత్వానికి దూరమైపోయాడు. జమానును చూస్తుంటే చలమయ్యకు జాలి. (మనసులో) అరేయ్ మల్లిగా నీకు సేటు కళ్ళకు డబ్బిచ్చేది కూలి చేసినందుకు అని చెప్పాలన్న ఆ వేదన "హు! నీస్థితే ఇల నాశనమై నవ్వుల పాలవుతుంటే కూలికి విషం త్రాగే ఆ మల్లిగాని లొల్లి నీ కెందుకు" అంతరాత్మ కొరడా దెబ్బ.

మంచి మనిషి మానసికంగా కృంగి కృశించి





మేలైన పొగాకుతో, అత్యుత్తమమైన ఆకులతో, నిపుణులైన పనివారలుచే తయారుచేస్తున్నాము.

★

# మల్లిస్సేరి బీడీలు

అత్యుత్తమమైనదని లక్షలాది ప్రజలు వాడుతున్నారు.

★

Grams : "MALLISSERI" Phone : 24031

**MALLISSERI BEEDI WORKS**

**24-60, Sullivan Street, Coimbatore - 641001.**

O.S.R.


MAHENDRA

పంపులు - మోటారులు


(ఐ. ఎస్. ఐ. లో ఆమోదించబడినది)

మీరు...

ఎక్కువ పంటలు పండించుటకు



మహేంద్ర



పంపులు మరియు మోటారులను

అమర్చండి.

"మహేంద్ర" ఎలెక్ట్రిక్ మోటారులు మరియు సెంట్రీఫ్యూగల్ పంపులు సింగిల్ ఫేస్, 3 ఫేస్ మోనోబ్లాక్స్ కప్పల్డ్ సెట్ మరియు బెల్ట్ పంపులు అన్ని సైజులలోనూ దొరుకును.

ఆంధ్ర ప్రభుత్వము వారిచే తక్కావి కంతులలో అంగీకరించబడినది.

: వివరములకు :

ఫోన్ : 90128. గ్రాం : "మహేంద్ర"

MAHENDRA
ENGINEERING WORKS,
Coimbatore-641037.

పోతున్న సమయంలోకూడా తన ధ్యేయాన్ని, నమ్మిన న్యాయాన్ని వీడడు. అదే మన చలమయ్య దొర తత్వం. చలమయ్యాది గణించదగిన గుణం. తోబుట్టువును వరకట్నం తేలేదని తిట్టి వెళ్ళగొట్టినప్పుడు చేసినదీ ఋణం.

పుట్టి పెరిగిందీ మధ్య తరగతి కుటుంబంలో. తాతలనాటి అట్టహాసాన్ని నెమరువేసుకొని సంతోషపడటం తప్ప వేరే ఏమీ లేదు ఈ వంశం వారికి. ఎదుటి మనిషి కుమిలిపోతుంటే చలమయ్య మది కమిలిపోతుంటుంది. సైరికునిగా తన కండలు కరిగించుతూ చిక్కిన శరీరంలో తన యత్నం కొనసాగిస్తూ బ్రతుకు గడుపుతున్న చలమయ్య హృదయం బాధలనిలయం.

పద నేనె అచటి దాకా వచ్చి మీ సేటుకు సంజాయిషీ చెప్పుకుంటానంటూ ఆరణ్యవాసానికి వెళ్తున్న శ్రీరామునిలా నడిచాడు చలమయ్య దొర.

"దొరా దండం" అన్నాడో పెద్ద మనిషి.

ఛీ! ఛీ! ఈ ధొరతనమే నా పాలిటి గండం అనుకొన్నా, ఎదుటివాడి దండాన్ని స్వీకరించాడు. చలమయ్య హృది నిండా ఏదో తీరని ఆవేదన చేరి ఆటలాడుతుంది. ఈ అప్పులు తీర్చేందుకు సర్కారోళ్ళ దగ్గర కెళ్ళి అప్పు అడిగితే పెద్ద కులాలోళ్ళకు లేవన్నారు. అప్పటి నుండే ఈ ధొరతనం పట్ల విసుగు పుట్టింది.

"అయ్యా! సేటూ నీవు మా పాలిటి దేవుడివి అంటూ సేటిచ్చిన డబ్బు జేబులో వేసుకొని కదిలాడు డబ్బు చూడగనె కనులు మూసుకుపోయిన గరీబు మనిషి."

"సేటూ! నీకు దండం పెడతా, ఓ పది రూపాయలు తక్కువవున్నాయి వచ్చే నెల్లో యిత్తాను."

అరేయ్! తీసుకొన్ననాడు యాడపోయిందిరా ఈ తెలివి. ఇచ్చే శక్తిలేనివాడు అప్పెందుకు చేయాలిరా అంటూ కసిరాడు సేటు.

చలమయ్య గుండె నిండా గుబులు. సేటుకు జవాబేమి యివ్వాలో తెలియడంలేదు, ఎదురుగా జరిగిన రాద్ధాంతం చూసేసరికి, మతిపోయే స్థితి. డబ్బు ఎలా రావాలి, సేటు కెలా యివ్వాలి.


కడుపులో కరకరలాడే ఆకలి, ఉన్నదో లేనిదో ఇంత తిందామని ఇల్లు చేరేసరికి ఈ సమస్య ఎదురునిల్చింది. ఆకలి పక్కకు జరిగి ఆవేదన పెరిగింది. రకరకాల సమస్యలతో ఉక్కిరిబిక్కిరి అయ్యే చలమయ్య సేటుముందు పిల్లిలా నిల్చున్నాడు.

ఏమయ్యా దొరా ఇవాంళనన్నా నీకు అప్పు తీర్చాలనిపించిందా లేదా? ఇంకా ఎన్నాళ్ళు చూడమంటావు చెప్పు. నేనేం టంకశాల పెట్టానా, నాకూ అవస్థలున్నాయి, అంటూ ఏకదాటిగా చెప్పుకుపోతున్న సేటు మొఖం చింత నిప్పుల్లాగుంది.

"నీ అప్పు తీర్చకుంటే మాకు పుట్ట గతు లుంటాయా బాబూ" అంటూ నీళ్ళు నలుముతూ కూర్చున్న రామయ్యకుకూడా అప్పు కావాలేమో!

మిత్తికి మిత్తి కడుతూ చాలామందిని చిత్తు చేస్తున్న సేటుకు కావల్సింది డబ్బు! దీనికోసం ఏం చేయాలన్న వెనుకాడని తత్వం. తిమ్మిని బమ్మిని, బమ్మిని తిమ్మి చేయడంలో కడు నేర్పరి. ఇటు ప్రజలకూ, అటు ప్రభుత్వానికీ కాన రాకుండా మంచితనానికీ మంచి మనుగడకీ కన్నం వేస్తున్న కసాయి ఈ సేటు. డబ్బు తప్ప లోకంలో విలువైన దేదీ లేదనేది సేటు స్టేట్ మెంట్.

ఏ మనాలో తెలియని సందిగ్ధ స్థితి చలమయ్యను చంకలో వేసుకుంది. కొండ చిలువ నాలుకపై నొక ఊపిరితో కొట్టు మిట్టాడుతున్న జీవి తపన లాగుంది చలమయ్య గతి. పాపం! చలమయ్య తల మునకలయ్యేట్లు యోచించి "ఈరోజు కొక్కనాటికి ఆగు" రేపు తప్పకుండా యిస్తానని విన్నవించు కొన్నాడు.



ఇలాంటి ఒక్క రోజులు ఎన్ని అయి పోయాయో గుర్తు తెచ్చుకో కటువుగా అన్నాడు సేటు.

ఏదో పరిస్థితి అనుకూలించక ఇలా అవుతుంది, విధి వైపరీత్యానికి ఎవరమేమి చేస్తాం. నాకు మాత్రం అప్పు తీర్చాలన్న ఆవేదన లేదా!

అందుకే అప్పు ఇంత తొందరగా తీరుస్తున్నావ్. ఈమారు ఓపిక పడ్తున్నా, నీవు రేపు ఈ వేళకు డబ్బు ముట్ట చెప్పకపోయిన యెడల నీ యిల్లు వేలం వేయాల్సి వస్తుంది షావుకారి తీర్పు.

చలమయ్యకు చెంపదెబ్బ చర్చినట్లయ్యింది తన హీనస్థితికి నొచ్చుకుంటూ తమాయించుకొన్నాడు.

భారంగా ఇల్లు చేరేసరికి భార్యామణి ఎదురైంది, చిరునవ్వుతో కాదు, చిరు కోపంతో.

దీనికేం ముంచుకొచ్చిందోనని అంతుపట్టక చలమయ్య దొర యోచిస్తూ కుర్చీలో కూలబడ్డాడు, కూడుకూడా సహించని స్థితి.

ఇంకా కూలబడ్డావ్! నీకు ఆకలి కాకపోతే ఇంట్లో దానికికూడా ఆకలి కాదా, భార్యామణీ కేక.

సమాధానం ఏం యిస్తాడు? బాధల సముద్రంలో మునిగి శ్వాస పీల్చుకోలేని స్థితిలోని చలమయ్య ఓపికకూడ దీసుకొని నాకేమీ వద్దు, నీవు తిను అంటూనె ప్రశాంతంగా ఉన్న పశువుల పాకలోకి కదిలాడు, సేటు సెలవిచ్చిన మాటలను. రేపటి కర్తవ్యాన్ని తల్చుకుంటూ.





♦ ఎలెక్ట్రిక్ మోటార్లు.
♦ కాఫీ గింజలను రోస్టుచేసే యంత్రములు.
♦ కాఫీ గింజలను రుబ్బే యంత్రములు.
♦ నాన పెట్టబడ్డ ఆహార ధాన్యాలను రుబ్బే యంత్రములు.
♦ చికరి మిక్సింగ్ మెషిన్స్ మరియు వాషింగ్ మెషిన్స్.

ఈ యంత్రములన్నీ తయారిస్తున్నాము.
మీకు కావలసిన వాటికి ఆర్డరు చేస్తే వెంటనే పంపగలము.

: వివరములకు :

Phone: 22430

**Jothi Engineering Works**

165, PATEL ROAD :: COIMBATORE-641009